# ఓ జ్ఞాన యాత్ర – చిన్న శోధయాత్ర

పల్లెసృజన ఎవరి 'చిన్ని శోధ యాత్ర' ఒక జ్ఞాన యాత్ర. 15 – 17 డిశంబర్‌లో జరిగిన ఈ శోధయాత్ర విశాఖజిల్లా కొత్తకోట నుండి కొమ్మంగి వరకూ 52కి॥ నడకతో ఎంతో జ్ఞానాన్ని, తృప్తిని, ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. ప్రకృతితో, గ్రామాలలో, యాత్రికులతో, మనం మనతో మమేకమై సాగిన ఈ మూడు రోజులు జీవితంలో అత్యంత మరుపురాని రోజులుగా నిలిచిండిపోయాయి. ఇది జ్ఞానయాత్ర కాదు సాహసయాత్ర.'జ్ఞానగని' బ్రిగేడియర్ శ్రీ పి. గణేశంగారితో నడక, వారి మాటలు, ఇన్నోనేటర్ల కథలు, కథనాలు, గ్రాస్ రూట్‌లో అంటే పల్లెల్లో, రైతుల్లో పెద్దల్లో వున్న జ్ఞానం, అన్ని కిలోమీటర్లలో వచ్చే కొండలు,గుంటలు, మట్టిరోడ్లు, పచ్చటి పంట పొలాలు, టీళ్ళు, తోటలు, సెలయేర్లు దాటుకుంటూ, చిమ్మ చీకట్లో నక్షత్రాల వెలుతురులో ప్రయాణం ఎవరికి వారు ఎంత నేర్చుకొంటామో కదా!

ఎన్నో సంవత్సరాల నుండి అనుభవంలో నుండి, కష్టాల్లోనుంచి బయటకొచ్చిన సృజనాత్మకతను వెతికి సమాజానికి తెలియపరచటం, సృజనాత్మకతగల వ్యక్తులను (ఇన్నోవేటర్స్‌ని) గౌరవించి వారిని ప్రపంచానికి పరిచయం చేయాలన్న ప్రధాన లక్ష్యంతో 2005లో బ్రిగేడియల్ పి. గణేశంగారిఆధ్వర్యంలో ఏర్పాటయిన స్వచ్ఛంద సంస్థ 'పల్లెసృజన'. పల్లెల్లోని జ్ఞానవేత్తల జ్ఞానాన్ని గుర్తించి, గ్రంధికరించి, ఆ జ్ఞానాన్ని సమాజానికి అందించటంతో పాటు ఆ జ్ఞానావర్తను సమాజం గుర్తించేలా చేయటం. 'నేషనల్ ఇన్నోనేషన్ పౌండేషన్ (ఎనె. ఐ. ఎఫ్ ) లో భాగంగా ఈ శోధయాత్రల ద్వారా విద్యార్ధులను 'ఇగ్నైట్' ప్రాజెక్టుల గురించి, వారిలో నిఖిడీకృతమైన సృజనను బయటకు తీసే ఈ కార్యక్రమమే శోధయాత్ర.

'పల్లెసృజన' ఆద్వర్యంలో డిశంబర్ 15 – 17న సాగిన ఈ చిన్నశోధ యాత్రలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నాను.

మొదటి రోజునుండే అధే స్పూర్తితో, అదే సహనంతో అంతే పాషనేట్‌గా ఇన్నోవేషన్స్ కథనాలను వినిపించే గణేశంగారు ఎంత మహానుభావులో ఆయనో పెద్దగురువు. 'కాటలిస్ట్‌ని మాత్రమే నేను' అని ఆయన అంటున్నా ఎంతో మందిని ప్రోత్సహించి వారి ఇన్నోవేషన్'కి ఓ గుర్తింపు తెచ్చే క్రమంలో, ప్రభుత్వ నిధులు సరిగ్గా ఖర్చు అయ్యేట్లుగా పని చేసేవిధానం, లంచాలకు, అవినీతికి దూరంగా ఎవరికివారు వారిశక్తి సామర్థ్యాలపై నమ్మకం పెట్టుకొనే విధంగా ఆయన చేస్తున్న ఈ మహాయజ్ఞం మరింత మందికి చేరువకావాలని మనస్సారా కోరుతున్నాం.

ఎటువంటి ఖర్చు లేకుండా నామమాత్రపు ఖర్చుతో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకుంటూ,

ఆరోగ్యంగా, ఆనందంగా ఇలాంటి యాత్రలు అందరూ చేయాలికదా అన్పించకమానదు. ఈ యాత్రలన్నీ ప్రకృతి ఒడిలోనే కాబట్టి రోజువారీ సిటీ గందరగోళానికి దూరంగా ప్రకృతిలో గడపటం ఎంత అద్భుతమో, నిశ్శబ్దంగా, అంతరాత్మతో మాట్లాడుకుంటూ అక్కడక్కడా వినిపించే పల్లెమాటలు, పక్షులకూతలు, సహచరుల సంభాషణలు, పల్లెతిండి, పల్లెనిద్ర మరవలేనిది.

మధ్యలో కన్పడే స్కూలు పిల్లలకు ఈ జ్ఞానాన్ని పరిచయం చేయటం వారిని కూడా ఏదైనా కనిపెట్టమని ప్రోత్సహించటం, అప్పటికీ ఏమైనా కనిపెడితో వాటిని అందరికీ పరిచయం చేసి వాటికి పేటెంట్ తెప్పించి, వీటికో మార్కెట్టు కల్పించటం. అతి తక్కువ ధరలో అతిసులువుగా పర్యావరణానికి ఎటువంటి హానీ కలగకుండా, రైతు కష్టాన్ని కాస్తంత సులువు చేసి, వ్యవసాయంపై మమకారం కోల్పోకుండా చేయటం పల్లెసృజన' చేస్తున్న పని. ఇలా ఎన్నో ఇన్నోవేషన్ బహుళ ప్రయోజనాల (డ్రమ్‌సీటర్) ఎరువులు చల్లె సోలార్ యాత్ర, సోలార్ స్ప్రేయర్, పెడల్ పంపు, కరెంటు స్థంబాలకెక్కే సాధనం, పంచర్ కాని ట్యూబులు, తోపుడునాగలి, గ్రాస్ కట్టర్, శ్రీవరి వాటర్, ముక్కు పిల్టర్ ఇంకా ఎన్నోఎన్నెన్నో 'పల్లెసృజన' ఇన్నోవేటర్లు కనిపెట్టినవి.

ఎంతో మంది స్నేహితులను కలుస్తాం. ఎన్నో కబుర్లు చెప్పుకుంటాం తెలియని క్రొత్త విశయాలు తెలుసుకుంటాం. మొబైల్ లేకుండా, కరెంటు లేకుండా, సరిపోయినంత నీరు లేకుండా కూడా, రోజుకో 20 కి॥మీ నడిచి హాయిగా బ్రతకవచ్చని నిరూపిస్తుంది ఈ యాత్ర. ప్రకృతిపై, పల్లె మనిషిపై, తోటి యాత్రికులపై మనపై, మనకు నిరంతరం సహకరించే మన శరీరం, మెదడు, మనస్సుపై మనకెంతో ప్రేమ పెరుగుతుంది. స్వచ్ఛంగా, స్వతంత్రంగా ఆలోచిస్తాం, పిల్లలకు మరింత చేరువవుతాం, ముఖ్యంగా వారింట్లో మనచుట్టూ వున్న పెద్దలపై గౌరవాన్ని పెంచుకుంటూ, పర్యావరణాన్ని కాపాడుకోవటానికి ఆరాటపడతాం, ఇలాంటి అందమైన పల్లెలు కలకాలం మన ముందు తరాలకు మిగలాలని కోరుకుంటాం.

ఈ మొత్తం యాత్రలో ఈ పల్లెల్లో ఎక్కువ మంది వ్యవసాయంపైనే ఆధారపడివున్నారు. 20 నుంచి 25 శాతం పిల్లలు మాత్రమే వేరే ఉద్యోగాలకు వెల్తున్నారు, ఎందుకంటే పెద్దలకు పిల్లలంటే అంత ప్రేమ. పిల్లలు హాయిగా తమముందు ఉంటే చాలనే చల్లని మనస్సు. ఎక్కడా రణగొణధ్వనులు, ఆడంబరాలు, మేడలు, అపార్ట్‌మెంట్లు లేవు. చాలా గ్రామల్లో 10 ఎకరాలున్న రైతులు లేరు. అందరూ చిన్న రైతులు, రెక్కల కష్టంపై ఆధారపడేవారే. కొరలు, సామలు, ఆరికలు, తైదలు తినేవారు, ఇప్పుడు తెల్ల బియ్యం తినటంతో తమకు జబ్బులొస్తున్నాయని అందరూ అభిప్రాయపడ్తున్నారు. కాని వాటిని పండించటానికి ఇష్టపడటంలేదు. తక్కువ ఉష్ణోగ్రతతో ఆంధ్రాకాశ్మీరుగా పేరొందిన లమ్మునింగిలో మాత్రం ప్రకృతిని కొల్లగొట్టడం అంటే

అక్కడ రిసార్ట్లు, హెూటల్లు ప్రారంభమవుతున్నాయి. ఏజన్సీ ప్రాంతభూములు గిరిజనుల పేర్ల మీద ఉన్నా ఏదో తప్పులు చేసి ఇటువంటివి చేస్తారేమో. ఆదివారాలు రద్దీగా చాలాకార్లు, వాటిలో కుర్రాళ్ళు మందు, బిర్యానీ సెంటరు ఇవన్నీ చూసి అమ్మో లమ్మసింగ్ (లంబసింగి) కూడా కలుషితమవుతుంది అన్పించకమానదు.

మనిషి జీవనానికి అవసరమైన ఆహారాన్నందించే గ్రామాలు కలకాలం పచ్చపచ్చగా ఉండాలని, ఔత్సాహిక యువత భూమాతను కాపాడుకోవాలని, ప్రకృతిని మనం కాపాడితే అందుకు రెట్టింపు ప్రకృతి మనల్ని కాపాడుతుందని మన ఆశ. ఇంత మంచి సత్కార్యాన్ని చేతబూనిన పెద్దలు బ్రిగేడియర్ శ్రీ పి. గణేశ్‌గారు ధన్యులు. ఏమీ ఆశించకుండా పనిచేసే వాలంటీర్లకు కూడా మనమెంతో ఋణపడివుంటాం.

కృతజ్ఞతలతో

ఇంద్రాణి బి

అరవిందస్కూల్, కుంచనపల్లి.